# ప్రభాత సూర్యుడు
తెలుగు దినపత్రిక


RANGAREDDY, EDITION : 01, VOLUME : 95 EDITOR:CHERUKU UPENDAR, DATE : TUESDAY 08 AUGUST 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 95 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : మంగళవారం 8 ఆగస్టు 2023 పేజీలు : 4 వెల : 5/-


## చేనేతకు ప్రభుత్వం చేయూత

**చేనేతమిత్ర పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు రూ. 3 వేలు**

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు




రాష్ట్రంలోని నేతన్నల కోసం చేనేత మిత్ర అనే పథకాన్ని ఈ నెల నుంచే అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. చేనేతమిత్ర పథకం కింద ప్రతి మగ్గానికి

మిగతా 2లో...

## మూగబోయిన ప్రజా గానం

**మరుపురాని గళం ఆయన సొంతం - బాల్యం నుంచే ప్రజా జీవనం**

**తల్లి నుంచి అబ్బిన జానపదం - తుది శ్వాస వరకు పీడిత వర్గ పక్షపాతిగా గద్దర్**




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

నడుముకు తెల్లటిపంచె, ఒంటిపై నల్లటి గొంగడి, చేతికి కడియాలు, కాళ్లకు గజ్జెలు, తలకు ఎర్రటి వస్త్రంతో గద్దర్ ఎక్కడికి వెళ్లినా ప్రత్యేకంగా కనిపించేవారు. తర్వాత వస్త్రధారణ మార్చినా తనదైన శైలిని మాత్రం కొనసాగించారు. విద్యార్థి దశ నుంచే ప్రజాజీవితంలో సాగారు. తల్లి నుంచి జానపదాన్ని వారసత్వంగా అందిపుచ్చుకున్నారు. అనంతర కాలంలో తన ఆటపాటలతో తెలుగు గడ్డను అలరించారు. ప్రజల ఆత్మీయ బంధువుగా మారారు. వివిధ సామాజిక రుగ్మతలపై పోరాడారు. ఉస్మానియా ఇంజినీరింగ్ కళాశాలలో విప్లవపంథాను ఎంచుకుని పాటలతో చైతన్య దీప్తిని వెలిగించిన గద్దర్ కొంత కాలానికి జనజీవనన ప్రవంతిలోకి వచ్చినా తుదిశ్వాస విడిచేవరకు తనపాటతో చైతన్యవంతంగా జీవించారు. తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో ప్రత్యేకంగా నిలిచారు.

మిగతా 3లో...

## ఢిల్లీలోనే కమలం ఆపరేషన్



హైదరాబాద్- ప్రభాత సూర్యుడు

తెలంగాణలో ఎలాగైనా ఈసారి పాగా వేయాలనుకుంటున్న బీజేపీ ఆ దిశగా వ్యూహాలు రచిస్తోంది. దీనిలో భాగంగా రోజుకో సరికొత్త నిర్ణయం తీసుకుంటూ భారతీయ జనతా పార్టీ.. అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. మరికొన్ని నెలల్లో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయాత్తవుతున్న కాషాయ పార్టీ.. తెలంగాణ నాయకత్వ మార్పు నుంచి సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే మిషన్ 75 పేరుతో ఆపరేషన్ స్టార్ట్ చేసిన బీజేపీ ఒక్కొక్క నాయకుడు ఏ ఏ పని చేయాలి? ఎలా ప్రజల్లోకి వెళ్లాలి..? పార్టీ విస్తరణ.. బలమైన

మిగతా 2లో...

## ధిక్కార స్వరంతో గులాబీ నేతలు

హైదరాబాద్- ప్రభాత సూర్యుడు



అసెంబ్లీ ఎన్నికల ముంగిట్లో?అధికార బీఆర్ఎస్‌లో మునుపెన్నడూ లేని కొత్త తరహా వాతావరణం కనిపిస్తోంది. ఇన్నేళ్ళు అధిష్టానం ఎంపిక చేసిన వాళ్ళే అభ్యర్థులు, వాళ్ళు ఇచ్చిందే టిక్కెట్. కానీ? ఇప్పుడు మాత్రం పార్టీలో అసమ్మతి స్వరాలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నాయి. ఇంకా చెప్పాలంటే?. అధినాయకత్వానికే అల్టిమేటమ్ ఇచ్చే రేంజ్‌లో ఉన్నాయట అసంతృప్త స్వరాలు. సిట్టింగ్‌ని మీరు పీకేస్తారా? లేక టిక్కెట్ ఇచ్చాక మమ్మల్నే పీకమంటారా అంటూ ఓ రేంజ్‌లో వాయిస్ పెంచుతున్నట్టు తెలిసింది. అధిష్టానం ఆల్రెడీ ఎంపిక కసరత్తు మొదలుపెట్టేసిందని, ఈనెలలోనే తొలి జాబితా విడుదల ఉంటుందని ప్రచారం జరుగుతున్న తరుణంలో ఇక ఏ మాత్రం ఆలస్యం చేసినా?. దెబ్బై పోతామనుకుంటూ కార్యకలాపాలు ముమ్మరం చేశారట వివిధ నియోజకవర్గాల్లో అసంతృప్తులు. ఓవైపు సిట్టింగ్‌లకే సీట్లని అధిష్టానం అంటున్నా? అదంతా జాన్తా నై. మేం చెప్పినట్టు చేయకుంటే.. తర్వాత జరిగే పరిణామాలకు మా బాధ్యత లేదంటూ చెలరేగిపోవడం అధిష్టానానికి తలనొప్పిగా మారిందట. కొన్ని చోట్ల అసంతృప్తులంతా ఒక్కటై ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా లాబీయింగ్ మొదలుపెడితే?. మరికొన్ని చోట్ల ఎవరికి వారుగా ప్రయత్నాలు చేసుకుంటున్నారట.చొప్పదండిలో సిట్టింగ్ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్‌కు వ్యతిరేకంగా అసమ్మతి స్వరాలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. ఈ రిజర్వ్‌డ్ స్థానంలోని మూడు మండలాల్లో వెలమ, రెడ్లకు, ఒక మండలంలో బీసీ

మిగతా 2లో...

## చంద్రుడి వీడియో షేర్ చేసిన చంద్రయాన్



బెంగళూరు- ప్రభాత సూర్యుడు

ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్ 3 ప్రయోగం సక్సెస్‌ఫుల్‌గా ముందుకు సాగుతోంది. చంద్రుడిపై కాలుమోపడమే లక్ష్యంగా రోదసిలో పయనిస్తున్న భారత వ్యోమనౌక చంద్రయాన్-3 అనుకున్న లక్ష్యం దిశగా విజయవంతంగా దూసుకెళ్తోంది.ఇప్పటికే చంద్రుడికి అతి చేరువలోకి వెళ్లిన స్పేస్ క్రాఫ్ట్ తాజాగా ఒక వీడియోను రికార్డు చేసి పంపింది. చంద్రుడి ఉపరితలానికి సంబంధించిన ఈ వీడియోను ఇస్రో విడుదల చేసింది. ఈ చిత్రాల్లో చందమామ చాలా

మిగతా 2లో...

## అసెంబ్లీ అంటున్న షర్మిల..! లోకసభ అంటున్న రేవంత్





హైదరాబాద్- ప్రభాత సూర్యుడు

గత కొన్ని రోజులుగా వైఎస్ షర్మిల సైలెంట్ గా ఉంటున్నారు. కేవలం ట్విట్టర్ కే పరిమితమైన షర్మిల.. రాజకీయ ప్రస్థానంపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీతో షర్మిలా చేస్తున్న చర్చలకు ఇప్పుడు కొత్త ఇబ్బంది వచ్చినట్లు కనిపిస్తోంది.

మిగతా 2లో...

## మెదక్ తప్ప... ఇంకేదైనా



హైదరాబాద్- ప్రభాత సూర్యుడు

ఆమె ఒక ఫైర్ బ్రాండ్.. రాజకీయాల్లో తనకంటు ఓ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. ఓసారి ఎంపీగా కూడా గెలించింది. కానీ మళ్ళీ ఆ నియోజకవర్గం నుండి పోటీలో ఉండాలి అంటే నో అంటున్నారట. ఆ నియోజకవర్గం పై ఆమె ఆసక్తి ఎందుకు చూపడం లేదు. ఇంతకి అది ఏ నియోజకవర్గం తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. రాములమ్మ.. ఈ పేరు చెప్పగానే మీకు అర్థం అయ్యే

మిగతా 3లో...

## సర్కారీ ఆస్పత్రిలో పెరిగిన ప్రసవాలు

**ఒకే రోజు 44 మంది జననం**

మహబూబ్ నగర్- ప్రభాత సూర్యుడు



తెలంగాణలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని మంత్రులు, అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. కలెక్టర్లు, వారి భార్యలు, డిప్యూటీ కలెక్టర్, సబ్ కలెక్టర్, ఎస్పీల కుటుంబాల గర్భిణులు సైతం గవర్నమెంట్ హాస్పిటల్ లో పురుడు పోసుకున్నారు. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ రాష్ట్రంలోనే రికార్డు సృష్టించింది. రికార్డు స్థాయిలో ఒకే రోజు 44 మంది గర్భిణులు మహబూబ్ నగర్ గవర్నమెంట్ హాస్పిటల్ లో ప్రసవించారు. వైద్యులు శనివారం ఒక్కరోజు 44 మంది శిశువులకు పురుడు పోశారు. కాన్పు అయిన గర్భిణులంతా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వారేనని ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ కిషన్ తెలిపారు. 44 మంది ప్రసవాలలో కొందరు గర్భిణులకు నార్మల్ డెలివరీ కాగా, కొందరికి సీజేరియన్ చేసి తల్లి, బిడ్డకు ఏ ప్రమాదం లేకుండా డెలివరీ చేసినట్లు వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వం కేటీఆర్ కిట్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంగతి

మిగతా 2లో...

## కేంద్రీయ విద్యాలయాల్లో ఎంపీ కోటా పునరుద్ధరించేది లేదు

**స్పష్టం చేసిన కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి అన్నపూర్ణ దేవి**




న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు

దేశంలోని కేంద్రీయ విద్యాలయాల ప్రవేశాల్లో ఎంపీ కోటా సహా పలు కోటాలను కేంద్రం గతేడాది రద్దు చేసిన విషయం విదితమే. కేవీల్లో ఎంపీల కోటాను పునరుద్ధరించే అవకాశాలు

మిగతా 2లో...

## ఢిల్లీలోనే
# కమలం ఆపరేషన్

(మొదటిపేజీ తరువాయి)

నాయకత్వం.. ఎన్నికల్లో పోటీ.. ఇలా అన్ని అంశాలపై బ్లూ ప్రింట్లు ఇస్తూ మరి అధిష్టానం రోజూ మానిటరింగ్ చేస్తోంది. అయితే, ఈ తతంగమంతా మొత్తం కూడా ఢిల్లీలోనే జరుగుతుంది. దీనికి సంబంధించి ఢిల్లీలో ఒక వార్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేశారు అగ్రనేతలు..గతవారం కేంద్ర మంత్రి బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇంట్లో అమిత్ షా ప్రత్యేక బేటీ జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర, జాతీయ నాయకులు పాల్గొన్నారు. ఈ మీటింగ్‌లో అమిత్ షా తెలంగాణ నాయకులకు పార్టీ అధికారంలోకి రావడం కోసం ఎలా ముందుకు పోవాలి అనేదానిపై నేతలకు దిశ నిర్దేశం చేసినట్టుగా సమాచారం.. అందులో భాగంగా ఇక నుంచి కీలక భేటీలన్నీ ఢిల్లీలోనే జరపాలని అమిత్ షా నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ముఖ్యమైన మీటింగ్ అయిన ఇక నుంచి ఢిల్లీనే వేదిక అని తెలుస్తోంది. అంతేకాదు ఇంటర్నల్ ఇష్యూస్ ఏమున్నా గానీ పార్టీ మీటింగ్ లో మాట్లాడాలని.. పార్టీ నిర్ణయం దాటి ఎవరు అనవసరపు కామెంట్స్ చేయొద్దని చాలా సీరియస్‌గా చెప్పినట్టు తెలుస్తుంది. ఎన్నికల వేళ రాష్ట్రలో ఎలాంటి స్ట్రాటజీ ప్లే చేయాలాన్న ఇట్టే ప్రభుత్వానికి తెలిసిపోతుందనే ఉద్దేశంతోనే ఢిల్లీలో ఆపరేషన్ జరపాలనే నిర్ణయం జరిగినట్టుగా చెప్తున్నాయి కాషాయ పార్టీ వర్గాలు.. అలా కాకపోయినప్పటికీ.. స్ట్రాటజీ అమలు చేసే విషయంలో నాయకులకు కీలక సూచనలు చేయడానికి ఢిల్లీ అయితే బాగుంటుందని అగ్రనేతల అభిప్రాయమని తెలుస్తోంది.ఇక పార్టీలో జాయినింగ్‌కి సంబంధించిన అంశం కూడా చాలా సీక్రెట్‌గా మెయింటైన్ చేస్తున్నారు బీజేపీ పెద్దలు.. ఎవరితో చర్చలు జరుపుతున్నారు.. ఎవరు పార్టీలో జాయిన్ అవుతున్నారు..? అనే అంశాన్ని ఒక సీక్రెట్ ఆపరేషన్ లాగా కొనసాగిస్తున్నారని టాక్.. ఢిల్లీలో పార్టీలో జాయిన్ అయ్యే వరకు కూడా వారి పేర్లను ఎక్కడా కూడా బయట బహిర్గతం చేయడం లేదు. కేవలం పెద్ద ఎత్తున జాయినింగ్స్ ఉంటాయి అన్న దానిపై మాత్రమే లీకులు ఇస్తున్నారని.. కానీ, చేరడం మాత్రం పక్కా అంటూ బీజేపీ వర్గాలు పేర్కొంటున్నాయి.మొత్తనికి రాష్టంలో గ్రాఫ్ తగ్గిం దనుకున్న బీజేపీ కొత్త కొత్త వ్యూహాలతో సరికొత్త ప్రాణాళికతో మళ్లీ బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం తామేనని.. ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాలనే ప్రయత్నం చేస్తున్నట్లు.. దీనిలో భాగంగా బీజేపీ అధిష్టానం రూట్‌మ్యాప్ సిద్ధం చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అయితే, కమలం పార్టీ ఇందులో సక్సెస్ అవుతుందో లేదో చూడాలి మరి.

## అసెంబ్లీ అంటున్న షర్మిల..!
## లోకసభ అంటున్న రేవంత్

(మొదటిపేజీ తరువాయి)

ఇంతకు షర్మిల ఎదుట కాంగ్రెస్ పెట్టిన ప్రతిపాదన ఏంటి? కాంగ్రెస్ ముందు షర్మిల ఉంచుతున్న షరతులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. వివరాల్లోకి వెళ్తే వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరికపై చర్చ సాగుతూనే ఉంది. కాంగ్రెస్‌లో చేరే విషయంపై కొన్ని కండీషన్స్?తో బ్రేక్‌లు పడ్డట్టు తెలుస్తుంది. షరతులే అడ్డంకిగా మారాయనే ప్రచారం జరుగుతోంది. ఏపీలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని షర్మిలను కాంగ్రెస్ అధిష్టానం కోరుతోందని అందుకు ఆమె మొదటి నుండి ససేమిరా అంటున్నారనేది బహిరంగ రహస్యమే.రేవంత్ రెడ్డి కూడా షర్మిల ఆంధ్రలో ఏమైనా చేసుకోవచ్చు అంటూ బహిరంగ ప్రకటనలు చేయడం.. అదే విషయం అధిష్ఠానం వద్ద చెప్పడంతో ఇప్పుడు షర్మిల కాంగ్రెస్ మధ్య జరగుతున్న చర్చలపై దాని ప్రభావం పడింది. కొంత కాలంగా తన పార్టీ కార్యకలాపాలకు కూడా షర్మిల దూరంగా ఉంటున్నారు. కాంగ్రెస్‌తో ఏదో ఒకటి తేల్చుకుని, ఆ తర్వాతే క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లాలన్న ఆలోచనతో షర్మిల ఉన్నారని సమాచారం. కాంగ్రెస్ పార్టీతో కలిసిది లేకపోతే మరో సారి పాదయాత్రతో పార్టీని ముందుకు నడిపించాలని షర్మిల భావిస్తున్నట్టు తెలుస్తుంది. ఈ నెల మూడో తారీకు నుంచి ఈ పాదయాత్ర మళ్ళీ మొదలవ్వాల్సి ఉన్న కాంగ్రెస్ పార్టీ నుంచి మరో ప్రతిపాదన రావడంతో షర్మిల పాదయాత్ర ఆలోచనను వాయిదా వేసుకున్నట్లు తెలుస్తుంది.షర్మిల ఎదుట కాంగ్రెస్ ఒక కొత్తప్రతిపాదన పెట్టినట్టు సమాచారం. షర్మిలను తెలంగాణ అసెంబ్లీకి పోటీ చేయించే ప్రతిపాదనను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యతిరేకిస్తున్నారు. దీంతో ఆమెను సికింద్రాబాద్ లోక్‌సభ బరిలో దింపాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్టానం ఉందని తెలిసింది. ఈ మేరకు ఆమెతో మరోసారి చర్చలు జరుపుతున్నారని సమాచారం. సికింద్రాబాద్ నుంచి షర్మిలను బరిలో దింపడానికి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా నడుచుకుంటోంది. సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో క్రిస్టియన్ల ఓట్లు కీలకంగా ఉన్నాయి. ఆ నియోజకవర్గం నుంచి షర్మిల నిలిస్తే సులువుగా గెలవడంతో పాటు సెటిలర్స్, వైఎస్సార్ అభిమానులు, ఆమె సామాజికవర్గం ఓట్లను ప్రభావితం చేయగలుగుతారని కాంగ్రెస్ అధిష్టానం ఆలోచిస్తున్నట్లు సమాచారం. అయితే షర్మిల దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పాలేరు నుంచి ఎట్టి పరిస్థితిలో పోటీ చేయాలని సిద్ధమవుతున్న వేళ ఆమె కార్యస్థలాన్ని మార్చుకోవడానికి సిద్ధంగా లేరు. అయితే కాంగ్రెస్ పార్టీతో చివరిదపా చర్చలు ప్రస్తుతం నడుస్తున్నాయి కనుక షర్మిల తన పాదయాత్రకు మళ్ళీ ప్రారంభించే అవకాశం ఉంది. ఒకవేళ పార్టీ షర్మిల కండిషన్‌కు ఒప్పుకుంటే ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీ సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారు. చూడాలి మరి షర్మిల రాజకీయ భవిష్యత్తు ఏ దిశకు వెళ్లనుందో !!

# చేనేతకు ప్రభుత్వం చేయూత

(మొదటిపేజీ తరువాయి)

నెలకు రూ. 3 వేలు ఇస్తామన్నారు. మన్నెగూడలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.చేనేత మీద 5 శాతం జీఎస్టీ వేసిన మొట్టమొదటి ప్రధాని మోదీ అని కేటీఆర్ మండిపడ్డారు. చేనేత వద్దు.. అన్ని రద్దు అనేలా కేంద్రం తీరు ఉందని ధ్వజమెత్తారు. కేంద్రం చేనేతకారులపై మరిన్ని భారాలు వేస్తుందన్నారు. చిన్నప్పుడు చేనేతకారుల ఇంట్లో ఉండి సీఎం కేసీఆర్ చదువుకున్నారు. చేనేత కార్మికుల గురించి సీఎం కేసీఆర్‌కు తెలిసినంత ఎవరికి తెలియదు. సీఎం కేసీఆర్ చేనేతకు చేయూత పథకం తీసుకొచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు.

**చేనేతలకు రూ. 200 కోట్ల రుణాలు..**

చేనేతలకు డీసీసీబీ, టెస్కాబ్ ద్వారా రూ. 200 కోట్ల రుణాలు అందిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. చేనేతలు తమ నివాసాల వద్ద షెడ్ నిర్మించుకునేందుకు సాయం చేస్తామని ప్రకటించారు. నేతన్నకు చేయూత ద్వారా 59 నుంచి 75 ఏండ్ల వరకు బీమా అమలు చేస్తున్నాం. ఈ పథకం ద్వారా రూ. 5 లక్షల బీమా కల్పిస్తామన్నారు. చేనేత హెల్త్ కార్డుల ద్వారా ఓపీ సేవలకు రూ. 25 వేలు ఇస్తామని ప్రకటించారు. నేటి నుంచి తెలంగాణ చేనేత మగ్గం పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రూ. 40.50 కోట్లతో 10,652 ఫ్రేమ్ మగ్గాలు అందుబాటులోకి తెస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

**నేతన్నల కోసం చేనేత హెల్త్ కార్డు..**

మృతి చెందిన కార్మికుల కుటుంబానికి టెస్కో సాయం రూ. 25 వేలకు పెంచుతామని కేటీఆర్ తెలిపారు. నేతన్నల కోసం చేనేత హెల్త్ కార్డు ప్రారంభిస్తున్నామని తెలిపారు. చేనేత కార్మికులను కాపాడుకుంటానని 2001లోనే సీఎం కేసీఆర్ చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారు. వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేశాం. శ్రామికులుగా సూరత్ వెళ్లి పారిశ్రామికులుగా స్వరాష్ట్రం తిరిగి వచ్చారు. ఉప్పల్‌లో అద్భుతమైన హ్యాండ్‌లూం మ్యూజియం నిర్మిస్తాం. పోచంపల్లి హ్యాండ్‌లూం పార్కును రూ. 12.60 కోట్లతో పునరుద్ధరణ చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు.

# సర్కారీ ఆస్పత్రిలో పెరిగిన ప్రసవాలు

(మొదటిపేజీ తరువాయి)

తెలిసిందే. కేసీఆర్ కిట్ పథకం తెచ్చిన తరువాత రాష్ట్రంలో గవర్నమెంట్ హాస్పిటల్స్ లో డెలివరీల సంఖ్య భారీగా పెరుగుతోంది. బాలింతలను ఇంటికి తరలించేందుకు అమ్మ ఒడి వాహనాలను సైతం వినియోగిస్తున్నారు. ఆరోగ్య లక్ష్మి పథకం కింద గర్భిణులకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ వంటి మెడిసిన్స్‌ను అందిస్తున్నారు.సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సైతం డాక్టర్లు, వైద్య సిబ్బందికి కీలక సూచనలు చేశారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణులను జాగ్రత్తగా చూసుకోవాలని, సకాలంలో వారికి వైద్యం అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా గర్భిణిలకు నార్మల్ డెలివరీలు చేసేందుకు వైద్యులు ప్రాధాన్యత ఇవ్వాలని, అత్యవసరమైతే.. తల్లిబిడ్డలకు ఇబ్బంది అనుకుంటే తప్పా సిజేరియన్ చేయకూడదని గతంలో పలుమార్లు సూచించారు.సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సైతం డాక్టర్లు, వైద్య సిబ్బందికి కీలక సూచనలు చేశారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణులను జాగ్రత్తగా చూసుకోవాలని, సకాలంలో వారికి వైద్యం అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా గర్భిణిలకు నార్మల్ డెలివరీలు చేసేందుకు వైద్యులు ప్రాధాన్యత ఇవ్వాలని, అత్యవసరమైతే.. తల్లిబిడ్డలకు ఇబ్బంది అనుకుంటే తప్పా సిజేరియన్ చేయకూడదని గతంలో పలుమార్లు సూచించారు.కేసీఆర్ కిట్ పథకాన్ని 2017 జూన్ 4 వ తేదీ నుంచి అమలులోకి తెచ్చింది. గర్భిణీ స్త్రీల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐఅఖీ కిట్ స్కీమ్ ప్రారంభించింది. గర్భిణీ స్త్రీలు ఈ పథకాన్ని గరిష్టంగా 2 డెలివరీలకు ఉపయోగించుకోవచ్చు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుకు వచ్చి ప్రసవం అయిన మహిళలు ఈ పథకాన్ని ఉపయోగించుకోవచ్చు. ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం గర్భిణీలతో పాటు నవజాత శిశువుకు అవసరమైనవి అందించడం. ఈ పథకం కింద గర్భిణీ స్త్రీలు రూ. మూడు దశలలో 12,000. ఒక శిశువు అమ్మాయి అయితే అదనపు రూ. 1000 ప్రభుత్వం అందిస్తుంది. కేసీఆర్ కిట్ లో బేబీకి నూనె, తల్లి, బిడ్డకు ఉపయోగపడే సబ్బులు, హ్యాండ్ బ్యాగ్, చిన్నారికి బొమ్మలు, డైపర్స్, బేబీ పౌడర్, షాంపూ, చీరలు, టవల్, నాప్కిన్స్, బేబీ బెడ్ మొత్తం 16 వస్తువులు ఐఅఖీ ఐఎలో ఉంటాయి.

# ధిక్కార స్వరంతో గులాబీ నేతలు

(మొదటిపేజీ తరువాయి)

నాయకులకు గట్టి పట్టుంది. అభ్యర్థి ఎంపిక నుంచి గెలుపుదాకా తెరవెనక పాత్ర వీరిదే ఉంటుంది. ఈ లాబీనే గతంలో సిట్టింగ్‌గా ఉన్న బొడిగె శోభకు కాదని రవిశంకర్‌కు టిక్కెట్ ఇప్పించిందన్నది లోకల్ టాక్. గెలిచాక రవిశంకర్ కూడా తమ మాట వినడం లేదంటూ? ఇప్పుడు బండపల్లి యాదగిరికి ఇప్పించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్టు తెలిసింది. రవిశంకర్ ఎమ్మెల్యే అయ్యాక తమలో తమకే తంపులు పెట్టే ప్రయత్నం చేశారన్నది ఆ లాబీ ప్రధాన ఆరోపణ. అటు రామగుండంలో కోరుకంటి చందర్‌కు టిక్కెట్ ఇవ్వవద్దంటూ గట్టిగానే మాట్లాడుతున్నారట అసమ్మతి నాయకులు. ఇక్కడ కందుల సంధ్యారాణి, మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, కార్మిక నాయకుడు రాజిరెడ్డి, కార్పొరేటర్ దంపతులు టిక్కెట్ ప్రయత్నాల్లో ఉన్నారు. ఐదుగురూ కలిసి ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పాదయాత్ర సైతం చేసి కలకలం రేపారు. తాజాగా ఈ గ్రూప్ నుంచి మరో ప్రతిపాదన కూడా గులాబీ అధిష్టానానికి వెళ్ళినట్టు తెలిసింది. మాలో ఎవరో ఒకరికి టిక్కెట్ ఇచ్చినా? అంతా కలిసి పని చేస్తాం తప్ప సిట్టింగ్‌కి మాత్రం ఇవ్వవద్దని అంటోందట అసమ్మతి వర్గం. ఇక మహబూబాబాద్‌లో శంకర్ నాయక్‌కు వ్యతిరేకంగా స్వరాలు వినిపిస్తున్నాయి. కేడర్‌ని అస్సలు పట్టించుకోవడం లేదని, ఆయనకు సీటిస్తే.. సహకరించే ప్రసక్తే లేదంటున్నారట ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు. ఇటు కల్వకుర్తిలో జైపాల్ యాదవ్ కు మళ్ళీ పోటీ చేసే అవకాశం ఇవ్వవద్దని నేతలు అంతా ఒక్క తాటిపైకి వచ్చారు.అవసరమైతే? ఆయన మీద స్వతంత్ర అభ్యర్థిని నిలబెట్టి గెలిపించుకుంటామంటోంది అసమ్మతి టీమ్. తాజాగా రంగారెడ్డి జిల్లాలోని ఓ ఫామ్ హౌస్ లో ఎమ్మెల్యే జైపాల్ కో హటావో , కల్వకుర్తి బీఆర్ఎస్ కో బచావో అంటూ నియోజకవర్గంలోని అసమ్మతి నాయకులంతా సమావేశమవడంపై హాట్ హాట్‌గా చర్చ జరుగుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కూడా కొన్ని చోట ఇలాంటి వాతావరణమే ఉంది.కోదాడ లో కూడా అదే పరిస్థితి ఉంది. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ని మార్చాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఆయన స్థానంలో తన పేరు పరిశీలించమని అడుగుతున్నారట పెరిక సామాజిక వర్గానికి చెందిన వనపర్తి లక్ష్మీనారాయణ. ఇప్పటికే ఆయన భార్య శిరీష కోదాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. నియోజకవర్గంలో తన సామాజికవర్గ ఓట్లు ఎక్కుగా ఉన్నందున తనకే టిక్కెట్ ఇవ్వాలన్నది ఆయన డిమాండ్ అట. దేవరకొండలో రవీంద్ర నాయక్‌కు మళ్ళీ ఛాన్స్ ఇవ్వవద్దని ఆ నియోజకవర్గ నేతలు అధిష్టానాన్ని కోరడం కూడా గులాబీ పార్టీలో కలకలం రేపుతోంది. ఇలా ఎక్కడికక్కడ సిట్టింగ్‌లకు సీట్లు ఇవ్వవద్దంటూ అసమ్మతి వర్గాలు బలపడటం, సవాల్ విసిరే స్థాయిలో మాట్లాడటం చూస్తుంటే? కొత్త కల్చర్ పెరుగుతున్నట్లు ఉందం టున్నారట సీనియర్ లీడర్స్. అసమ్మతులను అధిష్టానం బుజ్జగించి తెచ్చుకుంటుందా లేక తొక్కిపెడుతుందా అన్నది చూడాలంటున్నారు పార్టీ లీడర్స్.

### ఉప్పల్ శిల్పారామంలో
# చేనేత భవన్ నిర్మాణానికి కేటీఆర్ శంకుస్థాపన

హైదరాబాద్- ప్రభాత సూర్యుడు

తీయ చేనేత దినోత్సం సందర్భంగా ఉప్పల్ శిల్పారామంలో చేనేత భవన్ నిర్మాణానికి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ ఎల్.రమణతో కలిసి చేనేత భవన్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. 500 గజాల స్థలంలో దీనిని నిర్మిస్తున్నారు. అదేవిధంగా చేనేత వస్త్రాల వ్యాపార నిర్వహణ, క్రయవిక్రయాదారుల సమావేశాలు, సదస్సుల నిర్వహణ కోసం చేనేత కన్వెన్షన్ సెంటర్‌ను నిర్వహించన్నారు.



### చంద్రుడి వీడియో షేర్ చేసిన
# చంద్రయాన్

(మొదటిపేజీ తరువాయి)

దగ్గరగా కనిపిస్తుండటం విశేషం. చందమామపై లోయలు, పర్వతాలు, గ్రహశకలాల దాడుల దృశ్యాలను ఈ చిత్రాల్లో చూడొచ్చు. ఆగస్టు 5న చంద్రుడి కక్ష్యలోకి చంద్రయాన్ 3 స్పేస్ క్రాఫ్ట్ ప్రవేశించినప్పుడు చందమామ ఇలా కనిపిస్తోందంటూ ట్విట్టర్‌లో వీడియో షేర్ చేసింది ఇస్రో.ఇస్రో జులై 14న చంద్రయాన్ 3 ప్రయోగం ప్రారంభించిన విషయం విధితమే. ఆ తర్వాత కక్ష్యను పెంచుకొని, ఈ ఆగస్టు 1వ తేదీన చంద్రుడిని చేరే లూనార్ ట్రాన్స్‌ఫర్ ట్రాజెక్టరీలోకి ప్రవేశించింది. అనంతరం శనివారం రాత్రి 7 గంటల సమయంలో జాబిల్లికి చేరువగా ఉండే బిందువులోకి ప్రవేశించింది. లూనర్ ఆర్బిట్ ఇనసర్షన్ పక్రియను విజయవంతంగా చేపట్టామని, చంద్రయాన్-3 మొదటిదశ కక్ష్య తగ్గింపు ప్రక్రియను ఆగస్టు 6 వ తేదీ 11గంటలకు నిర్వహించారు. ఇలా కక్ష్యను తగ్గిస్తూ ఈ నెల 17 తర్వాత వ్యోమనౌకను చంద్రుడికి చేరువ చేస్తారు. అనంతరం వ్యోమనౌకను చంద్రుడికి 100 కి.మీల ఎత్తులోకి తీసుకళ్తారు. తదనంతరం ఈ నెల 23న చంద్రుడిపై ల్యాండర్ ను ల్యాండ్ చేస్తారు.ఇలా జాబిల్లికి నెమ్మదిగా చేరువవుతోంది చంద్రయాన్ 3. ఇక చంద్రుడికి సంబంధించి చంద్రయాన్?3 పంపించిన తొలి వీడియో ఇదే. ఈ క్రమంలోనే చంద్రుడికి మరింత చేరువ చేసే దిశగా శాస్త్రవేత్తలు ఆదివారం రాత్రి వ్యోమనౌకిలోని ఇంజన్‌ను మండించి కక్ష్యను కుదించారు. ఇక చంద్రయాన్-3ని చంద్రుడికి మరింత దగ్గర చేసే దిశగా ఈ నెల 9న మరో చిన్న కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. ఆగస్టు 9న మధ్యాహ్నం 1 గంట నుంచి 2 గంటల మధ్య ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. చివరిలో చంద్రుడికి 100 కి.మీలో ఎత్తున ఉన్న దీర్ఘవృత్తకార కక్ష్యలోకి చంద్రయాన్3ని ప్రవేశపెట్టనున్నారు. ఇక 23వ తేదీన జాబిల్లిపై ల్యాండ్ చేయనున్నారు. ఇదిలా ఉంటే చంద్రయాన్ 3 చంద్రుడి చుట్టూ మొదటి రౌండ్ ను పూర్తి చేసింది. మరో ఐదు రౌండ్లు పూర్తి చేసిన తర్వాత ల్యాండ్ కానున్న ల్యాండర్. చంద్రుడికి దగ్గరగా 170 కి.మీ, దూరంగా 4313 కి.మీ దూరంలో చంద్రయాన్ 3 ఉంది.

### కేంద్రీయ విద్యాలయాల్లో
## ఎంపీ కోటా పునరుద్ధరించేది లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నట్లు ఊహాగానాలు వినిపించాయి. ఈ ఊహాగానాలపై కేంద్రం స్పందించింది. కేవీల్లో ఎంపీల కోటాను పునరుద్ధరించే అవకాశం లేనేలేదని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి అన్నపూర్ణ దేవి రాజ్యసభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో స్పష్టం చేశారు.రక్షణ, పారామిలిటరీ, కేంద్ర స్వయం ప్రతిపత్తి సంస్థలు, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ వంటి కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో పని చేసే సిబ్బంది తరచూ బదిలీలపై వెళ్తుంటారు. కాబట్టి వారి పిల్లల చదువుకు ఆటంకం కలగకుండా దేశ వ్యాప్తంగా ఒకే విధమైన విద్యను నేర్చుకునేందుకు వీలుగా కేవీలను ప్రారంభించారు అని కేంద్ర మంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేవీల్లో ప్రవేశాలకు ఎంపీ సహా ఇతర కోటాలను అనుమతిస్తే తరగతి గదుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిపోతోంది. ఇది బోధనపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. అందుకే కేవీల్లో ఎంపీల కోటాను రద్దు చేశాం. ఎంపీ కోటాను మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చే ప్రతిపాదనేది ప్రస్తుతానికి కేంద్రం వద్ద లేదని అన్నపూర్ణ దేవి స్పష్టం చేశారు.

### పార్లమెంట్‌లో తిరిగి
## అడుగుపెట్టనున్న రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు

కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తిరిగి పార్లమెంట్ లోఅడుగుపెట్టనున్నారు. ఆయనపై వేసిన అనర్హతను ఎత్తివేస్తున్నట్లు లోక్ సభ సచివాలయంసోమవారం ప్రకటించింది. దీంతో ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో రాహుల్ పాల్గొననున్నారు. గతంలో మోదీ ఇంటి పేరుపై రాహుల్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో సుప్రీంకోర్టు గత వారం కీలక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని సూరత్ కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై దేశ అత్యున్నత న్యాయస్థానం స్టే విధించింది. ఎంపీ హోదాను కూడా పునరుద్ధరించింది. అలాగే వచ్చే ఏడాది జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ పోటీ చేసేందుకు కూడా సుప్రీంకోర్టు వీలు కల్పించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా రాహుల్ సభ్యత్వాన్ని దిగువ సభ పునరుద్ధరించింది. ఈ మేరకు లోక్ సభ సెక్రటేరియట్ సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. 2019 ఏప్రిల్ 13న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా 'దొంగలందరికీ మోదీ అనేసాధారణ ఇంటి పేరు ఎలా వచ్చింది?' అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. గుజరాత్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేష్ మోదీ దీనిపై సూరత్ కోర్టును ఆశ్రయించారు. రాహుల్ గాంధీపై క్రిమినల్ పరువు నష్టందావా వేశారు. విచారణ జరిపిన సూరత్ కోర్టు ఈ ఏడాది మార్చి 23న రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించిరెండేళ్లు జైలు శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఆ మరునాడు ఆయనపై నర్హత వేటువేశారు. మరోవైపు జైలు శిక్షపై స్టే కోసం రాహుల్ గాంధీ ట్రయల్ కోర్టుతోపాటు గుజరాత్ హైకోర్టుకు వెళ్లారు.ఫలితం లేకపోవడంతో చివరకు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన త్రిసభ్య ధర్మాసనంఊరట ఇచ్చింది.

## సంపాదకీయం

# ధరల నియంత్రించలేరా..!

దేశంలో రోజు రోజుకు నిత్యావసర ధరలతో పాటు టమాటాలు, మిర్చి ధరలు అమాంతంగా పెరిగి సామాన్య ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి.ప్రస్తుతం ప్రతి ఒక్కరి ఇంట్లో వాడుకునే కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. రోజురోజుకు మార్కెట్లో కూరగాయల రేట్లు సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితి నెలకొన్నది. రోజువారీ కూలీ చేసే ప్రజలు మూడు పూటలు తిండి తినలేని పరిస్థితి ఎదురవుతుంది. ప్రజలకు అవసరమయ్యే ఏదో ఒక వస్తువు ధర రోజురోజుకు విపరీతంగా పెరగడంతో నిత్యం ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ధరలు పెరుగుతున్న నేపథ్యంలో నిరుపేదలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలు ఎవరికీ పట్టడం లేదు. కనీసం నెలకు సరిపడా కూరగాయలతో పాటు నిత్యావసర వస్తువులు కొనాలంటే సుమారు రెండు వేల రూపాయల నుండి మూడు వేల రూపాయల వరకు తీసుకెళ్తే ఒక్క పైసా కూడా మళ్లీ మిగలడం లేదు. సామాన్య ప్రజలు కూలి పని ద్వారా సంపాదించిన రోజు వారి మొత్తం సంపాదన ఇంటి ఖర్చులకే సరిపోతోంది. రోజురోజుకు పెరుగుతున్న ధరలతో దిక్కుతోచని స్థితిలో సామాన్య మధ్య తరగతి ప్రజలు ఉన్నారు. ఆదాయం మూరెడైతే ఖర్చు మాత్రం బారెడవుతుండటంతో బతుకు ఎలా సాగించాలన్న సందిగ్ధంలో పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలు తల్లడిల్లుతున్నారు. ప్రతిరోజు ధరలు పెరుగుతుండడంతో సామాన్యుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. నిత్యావసర, కూరగాయల ధరలు రోజు రోజుకు పెరగడంతో పట్టపగలే వినియోగదారుడికి చుక్కలు కనిపిస్తున్నాయి. చిల్లర దుకాణాల నుంచి సూపర్ మార్కెట్ల దాకా వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం ధరలను ఇష్టారాజ్యంగా పెంచుతుండటంతో సామాన్య ప్రజలు ఇంటి నుండి మార్కెట్‌కు వెళ్లాలంటే జంకుతున్నారు. నిత్యావసర వస్తువుల బ్లాక్ చేసి ధరలను పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వాలు ప్రకటించిన ఆ దిశగా అధికారుల చర్యలు లేకపోవడంతో వినియోగదారులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా పెరిగిన ధరలతో సామాన్య ప్రజల బతుకులు అస్తవ్యస్తంగా మారాయి.దేశంలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన సామాన్య ప్రజలు వాడే టమాట ధర విపరీతంగా పెరుగుతోంది. ప్రతిరోజు కిలోకు 150 రూపాయల నుండి 200 రూపాయల వరకు ధర పలుకుతోంది. ఇక మిర్చి అయితే కొనలేక వెనుదిరుగుతున్నారు. నిత్యావసర వస్తువులైన మంచి నూనె, పాలు, పప్పులు రాకెట్ వేగంతో దూసుకుపోయే పరిస్థితి ఉన్నది. దేశంలో సుమారు 27% మంది సామాన్య పేద ప్రజలు పప్పు వాడకం మానేశారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణకు సవరణ చర్యలు తీసుకోవాలి. కానీ కేంద్ర ప్రభుత్వం రాబోయే ఎన్నికల వ్యూహాల్లో పథకాలు రచిస్తున్నారు తప్ప దేశ ప్రజానీకం ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో కనీసం ఆలోచన చేయకపోవడం శోచనీయం. మొక్కుబడి పర్యటనలు చేయడం ద్వారా అసలు సమస్యలకు పరిష్కారం లభించదు అని ఇకనైనా గ్రహించాలి.దేశవ్యాప్తంగా జూలై నెలలో రుతుపవనాలు ప్రారంభమైనప్పటికీ, సరైన వర్షపాతం నమోదు కాలేదు. తూతూమంత్రంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలుపుతోంది. ఈ పరిస్థితుల్లో రైతులకు లాభసాటిగా వ్యవసాయ రంగం మార్చేందుకు పాలకులు నూతన విధానాన్ని ప్రవేశపెట్టాలి. నూతన వంగడాలు పంటల సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు శిక్షణ అవగాహన కల్పించాలి. రాబోయే కాలంలో ఆహార ఉత్పత్తులకు ఆటంకం లేకుండా చూడాలి. తద్వారా దేశ జనాభా అనుగుణంగా ఆహార ధాన్యాల భద్రత కల్పించవచ్చు. అధిక ధరలకు కళ్లెం వెయ్యవచ్చు. జీఎస్టీ నెలకు లక్ష యాభై కోట్ల రూపాయలు సమకూరినా సెన్సెక్స్, నిఫ్టీ వంటివి లాభాల బాట బాటలో పయనించినా నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం నియంత్రణ చేయకుండా ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా దేశం వాస్తవ అభివృద్ధి సాధించలేదని గ్రహించాలి. కూరగాయల ధరలు కిరాణా సరుకులతో పోటీ పడుతున్నాయి.ఇక డీజిల్, పెట్రోల్, విద్యుత్, వంట గ్యాస్ నిత్యావసర ధరలతో సై సై అంటున్నాయి. నిత్యావసర ధరలతో పాటు కూరగాయల ధరలు రోజురోజుకు ఆకాశం అంటుతూ వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. వడగాడ్పుల దెబ్బ తగిలినా కోలుకోవచ్చు.. కానీ కూరగాయల దెబ్బ తగిలితే మాత్రం కోలుకోలేం అని ప్రజలు గ్రహిస్తున్నారు.ధరలు పెరిగిన సందర్భాల్లో ప్రభుత్వం ధరలు నిర్ణయించడమే కాక సహకార సంఘాల ద్వారా, ప్రభుత్వ ప్రత్యేక అమ్మకపు దుకాణాల ద్వారా ప్రజలకు తక్కువ ధరలకు సరుకులు అందించాలి. వ్యాపారస్తుల సరుకుల నిల్వపై ఆధికారుల నియంత్రణ ఉండాలి. నియంత్రణకు మించి సరుకులు ఉంటే వ్యాపారస్తులు వాటిని అనివార్యంగా మార్కెట్లోకి విడుదల చేయాలి. సరుకులు మార్కెట్లోకి రాగానే గత ధరలకు ... ఈ ధరలకు పెద్ద తేడా లేకుండా అమ్మకాలు జరగాలి. ప్రతి మార్కెట్లో, కిరాణం షాపు ముందు ధరల బోర్డు పెట్టాలి. దాన్ని తప్పకుండా అమలుపరచాలి.

## వృత్తి విద్యా కోర్సు కొరకు కంప్యూటర్లు పంపిణీ



**డోన్ - ప్రభాత సూర్యుడు** : డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు వృత్తి విద్యా కోర్సులను నడుపుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి తెలిపారు, స్థానిక పాత పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉదయం ఐటి ఉ ఐటిఇఎస్ కోర్సు లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి సమగ్ర శిక్ష అధ్వర్యంలో 5 కంప్యూటర్లు, ప్రింటర్ తో పాటు ప్రొజెక్టర్ ను ఇన్స్టాల్ చేయడం జరిగిందన్నారు,నేటి నూతన పోకడలకు అనుగుణంగా విద్యార్థులకు కంప్యూటర్ లో శిక్షణ ఇచ్చి, విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చెందించగలమని వొకేషనల్ ట్రైనర్ అల్లిపీరా, మహేష్ లు తెలిపారు, ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, శివప్రసాద్, వెంకటరమణ, లక్ష్మయ్య, బాబు, ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ కు సీనియర్ సిటీజన్స్ ఘన నివాళులు



**జగిత్యాల - ప్రభాత సూర్యుడు** ప్రజా యుద్ధ నౌక,తెలంగాణ రాష్ట్ర ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ ,పెన్షనర్ల అసోసియేషన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు సోమవారం అంబేద్కర్ విగ్రహం ఎదుట ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ గద్దర్ అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరుపాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించడం ఆయనకు సరైన గౌరవ మిచ్చినట్ల య్యిందన్నారు. అమ్మా తెలంగాణమా అంటూ చేసిన ఆకలి కేకలు గానం తో తెలంగాణ లో ఊరూరా ఉద్యమాన్ని ఉరకలెత్తించిన తొలి తరం ప్రజా గాయకుడు గద్దర్ ఆ మర్లపడ్డ గానం యుగాంతం వరకు మరపు రాని గానంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్,పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,జగిత్యాల పట్టణ అధ్యక్షుడు పోతాం శెట్టి సతీష్ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు వెలముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్,పెన్షనర్ల జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్,నాయకులు సయ్యద్ యూసుఫ్, పుల్లూరి సత్యనారాయణ, ఎక్బాల్, జంగిలి రామానందం, మోతె గంగారాం,మానాల కిషన్, సీనియర్ సిటీజన్స్,పెన్షనర్లు,తెలంగాణ ఉద్యమ కారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, టి.ఎస్. దివాకర్**



**జగిత్యాల - ప్రభాత సూర్యుడు** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, టి.ఎస్. దివాకర సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటో రియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు అదనపు కలెక్టర్లు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశి ంచారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 24 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మూగబోయిన ప్రజా గానం

(మొదటిపేజీ తరువాయి)

మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన రాసిన పాటలు ఉద్యమానికి కొత్త రూపుని ఇచ్చి ముందుకు తీసుకెళ్లాయి. ఉద్యమ సమయంలో గద్దర్ రాసిన పాటలు లేని కార్యక్రమం ఉండేది కాదంటే అతిశయోక్తికాదు. గద్దర్‌కు సతీమణి విమల, కుమారుడు సూర్యుడు, కుమార్తె వెన్నెల ఉన్నారు. రెండో కుమారుడు చంద్రుడు మరణించారు.ఆయన ఓ సామాజిక ఇంజినీరు : మెదక్ జిల్లా తూప్రాన్‌లో గద్దర్ జన్మించారు. తల్లిదండ్రులు గుమ్మడి లచ్చుమమ్మ, శేషయ్యల ఐదో సంతానం. ఉన్నత పాఠశాల విద్య వరకు తూప్రాన్, నిజామాబాద్ జిల్లా బోధన్‌లో సాగింది. గణితంలో 77% మార్కులు సాధించిన గద్దర్ హైదరాబాద్‌లోని ఉస్మానియా ఇంజినీరింగ్ కాలేజీలో ఇంజినీరింగ్ చేశారు. తండ్రి శేషయ్య మేస్త్రీ. మహారాష్ట్రలో మిలింద విశ్వవిద్యాలయం నిర్మాణ సమయంలో తన తండ్రి శేషయ్య అంబేద్కర్‌ను చాలా దగ్గరగా చూశారని, ఆయన ప్రభావంతోనే పేదరికంలో ఉన్నా తమను పట్టుదలగా చదివించారని గద్దర్ ఒక సందర్భంలో వెల్లడించారు. ఇంజినీరింగ్ చేస్తున్నప్పుడు గద్దర్ మొజాంజాహీ మార్కెట్ నుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయం వరకు ప్రతిరోజూ నడుచుకుంటూ వెళ్లి చదువుకునేవారు. అదే సమయంలో హైదరాబాద్‌లోని డిల్లీ దర్బార్ హోటల్‌లో ప్రతిరోజూ రెండు గంటలపాటు సర్వర్‌గా పని చేసేవారు. దళిత్ పాంథర్, నక్సల్‌బరీ ఉద్యమాల ప్రభావం గద్దర్‌ను ఇంజినీరింగ్‌ను విడిచిపెట్టేలా చేసింది. 1969 తెలంగాణ ఉద్యమంలో విద్యార్థిగా పాల్గొని జైలుకు వెళ్లారు. మొదట కెనరాబ్యాంకులో క్లర్క్‌గా చేరిన గద్దర్ 1984లో ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఆరంభంలో అంబేద్కర్‌పై, తర్వాత అల్లూరి సీతారామరాజుపై బుర్రకథలు చెప్పారు. మొదట ఆర్ట్ లవర్స్ అసోసియేషన్‌లో చేరి అనంతరం ఉద్యమం లోకి వెళ్లారు.

గద్దర్‌కు ఆ పేరెలా వచ్చిందంటే : గద్దర్ అసలు పేరు గుమ్మడి విఠల్‌రావ్. కొంతకాలానికి రావ్‌ని తొలగించుకుని గుమ్మడి విఠల్‌గా మారారు. బి.నరసింగరావు ప్రోత్సాహంతో 1971లో మొదటి పాట 'ఆపర రిక్షా' అని రాశారు. ఉద్యమంలో ఉన్నప్పుడు రచనల సందర్భంగా తాను రాసిన పాట కింద పేరు రాయాల్సి వచ్చినప్పుడు గుమ్మడి విఠల్ కాకుండా వేరే పేరు రాయాలని భావించారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా ఒక వెలుగు వెలిగిన గదర్ (తిరుగుబాటు) పార్టీ పేరును స్ఫూర్తిగా తీసుకొని తన పేరును గదర్‌గా మార్చుకున్నారు. ప్రింటింగ్‌లో పొరపాటుగా గద్దర్‌గా ప్రచురితమైంది. నాటి నుంచి గద్దర్‌గానే ప్రాచుర్యంలోకి వచ్చింది.ఆ కర్ర... తండ్రి ఇచ్చిందే :

గద్దర్ ఎక్కడికి వెళ్లినా పట్టుకెళ్లే కర్ర తన తండ్రిది. మొదట దానికి బుద్ధుడి జెండా ఉండేది. ఇంజినీరింగ్ కాలేజీలో చేరాక ఎర్రజెండా చేరింది. జ్యోతిబాపులేకు గుర్తుగా నీలం రంగును కూడా జత చేశారు. ప్రపంచాన్ని పీడన నుంచి విముక్తి చేయడానికే కారల్‌మార్క్స్ జ్ఞాన సిద్ధాంతాన్ని తెచ్చారని, అందుకే ఎర్ర జెండా కట్టినట్లు చెప్పేవారు. 'మార్క్స్ జ్ఞాన సిద్ధాంతం, ఫులే, అంబేద్కర్ భావాలను కలపాలనేది' తన వాదన అని పలుమార్లు తెలిపారు.'మై విలేజ్ ఆఫ్ 60 ఇయర్స్' పుస్తకం ఆవిష్కరించకుండానే : గద్దర్ తను పుట్టిన ఊరిపై ఒక పుస్తకాన్ని రచించాలని భావించారు.

2015లో నెల రోజులపాటు తూప్రాన్‌లోనే ఉండి పుస్తకం రాసేందుకు కార్యాచరణ మొదలుపెట్టారు. ప్రజల జీవన విధానంపై వీడియో చిత్రీకరిస్తూ సమాచారం సేకరించారు. పూర్వం కులవృత్తుల వారు ఎలా సేవలు అందించే వారో ఆ తరహాలోనే పనులు చేయించి వీడియో చిత్రీకరించారు. 'మై విలేజ్ ఆఫ్ 60 ఇయర్స్' పుస్తకం రాయడం దాదాపుగా పూర్తయిందని, త్వరలోనే ఆవిష్కరిస్తానన్నారు. ఇంతలోనే ఆయన మృతి చెందారు.

# మెదక్ తప్పా... ఇంకేదైనా

(మొదటిపేజీ తరువాయి)

ఉంటుంది ఆమె ఎవరో.. ప్రస్తుతం విజయ శాంతి రాజకీయాల్లో ఒక ఫైర్ బ్రాండ్. అయితే తాజాగా విజయశాంతి వచ్చే ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గం నుండి పోటీచేస్తుంది అని జోరుగా ప్రచారం జరుగుతోంది. బీజేపీ పార్టీ తరపున వచ్చే ఎన్నికల్లో మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తుంది అని పెద్ద ఎత్తున్న ప్రచారం చేస్తున్నారట బీజేపీ నేతలు. ఇక్కడ బీజేపీ పార్టీకి చెప్పుకోదగ్గ నాయకులు ఎవరు లేరని.. ఇక్కడ విజయశాంతిని పోటీ దింపుతే బాగుంటుంది అని బీజేపీ ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది.అయితే గత కొద్ది నెలల క్రితం విజయశాంతి మెదక్ నియోజకవర్గ పరిధిలో రెండు సార్లు పర్యటనలు చేయడంతో బీజేపీ తరపున పోటీలో ఉండడం పక్కనే అని అందరూ అనుకున్నారు. రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ అని పేరున్న విజయశాంతి మాత్రం మెదక్ నియోజకవర్గం నుండి పోటీ అంటే మాత్రం వెనక్కి తగ్గుతుందట. ఎక్కడి నుండి పోటీ చేయమన్న చేస్తా కానీ.. మెదక్ నుండి మాత్రం బరిలో ఉండకూడదు అనే నిర్ణయానికి వచ్చారట విజయశాంతి. ఈ మెదక్ నియోజకవర్గం ఈమెకు కొత్తన అంటే అది కాదు. గతంలో 2009లో మెదక్ పార్లమెంటు స్థానానికి అప్పటి టీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి ఘన విజయాన్ని సాధించారు విజయశాంతి. అప్పటి తెలంగాణ ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కూడా కీలకమైన పాత్ర పోషించారు. ఇదంత కూడా ఆమె మెదక్ ఎంపీగా గెలిచినప్పుడు జరిగిన విషయాలే. కానీ ప్రస్తుతం విజయశాంతి మాత్రం మెదక్ పేరు చెబితేనే బాగా ఇబ్బందికి గురి అవుతున్నారట. అప్పటి టీఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వచ్చిన అనంతరం, విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ తరపున 2014 ఎన్నికల్లో మెదక్ అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు విజయశాంతి.అయితే ఆ ఎన్నికల్లో విజయశాంతి ఓడిపోవడానికి ప్రధాన కారణం, మెదక్ నియోజకవర్గ పరిధిలో ఉన్న కొంతమంది నేతల వల్లేనట. విజయశాంతి మెదక్ అసెంబ్లీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచే అవకాశం ఉన్నప్పటికీ కూడా కొంతమంది నేతలు కావాలని ఓడగొట్టారని సమాచారం. అప్పటి సొంత పార్టీ నేతలు, ఇతర పార్టీ నేతలతో కలిసి అధికార పార్టీకి కోవర్ట్?లు గా మారి తన ఓటమికి కారణం అయ్యారని.. ఆ ఎపిసోడ్ తర్వాత ఇదే విషయాన్ని తన దగ్గరి వాళ్ళతో పదే పదే చెప్పుకొని బాధపడ్డారట విజయశాంతి. మాజీ ఎమ్మెల్యే పట్లొల్ల శశిధర్ రెడ్డి లాంటి వ్యక్తి, మరి కొందరు ఇతర పార్టీ నేతలతో కలిసి తన ఓటమికి కారణం అని అప్పట్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిసింది. 2018లో కాంగ్రెస్ పార్టీ మళ్ళీ టికెట్ ఇస్తాం అని చెప్పిన కూడా వద్దు అని తిరస్కరించారట విజయశాంతి. మెదక్ నియోజకవర్గ పరిధిలో ఉన్న నేతలు ఎలాంటి వారో తనకు అర్థం అయ్యిందని.. మళ్ళీ మెదక్ లో పోటీ చేసి తనకు ఉన్న ఇమేజ్ ను దెబ్బతీసుకోవడం తనకు ఇష్టం లేదని తనకు కావాల్సిన వారి వద్ద చెబుతోందట విజయ శాంతి. 2014 ఎన్నికల్లో మెదక్ లో గెలిచే అవకాశం ఉన్నప్పుడే అక్కడ ఉన్న అన్ని పార్టీలకు చెందిన లోకల్ లీడర్లు.. మొత్తం కోవర్ట్ లుగా మారి తన ఓటమికి కారణం అయిన విషయాన్ని ఇప్పటికి గుర్తు చేసుకొని బాధపడుతున్న రోజులు చాలానే ఉన్నాయట. అందుకే మెదక్ నుండి మళ్ళీ పోటీ చేసి ఇంకోసారి తప్పు చేయవద్దు అని డిసైడ్ అయ్యారట రాములమ్మ.

## రోడ్డు ప్రమాదంలో పోలీసు జవాను మృతి

### - పలువురికి గాయాలు



**ఏలూరు - ప్రభాత సూర్యుడు:** ఏలూరు జిల్లా టి. నర్సాపురం మండలం బొర్రంపాలెం గ్రామం నుండి తెలంగాణా రాష్ట్రానికి కూలిపనుల నిమిత్తం 16మంది తో వెళ్తున్న గూడ్స్ ఆటో తెలంగాణ మండలపల్లి వద్ద ఎదురుగా బైక్ వస్తున్న పోలీస్ కానిస్టేబుల్స్ ను ఢీకొన్న సంఘటనతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఇద్దరు కానిస్టేబుళ్ల తో పాటు ఆటోలో వున్న ఆరుగు కూలీలకు గాయాలు అయ్ఆయయి. ఒక కానిస్టేబుల్ మృతి చెందినట్లు సమాచారం..

## ఎమ్మెల్యే సీతక్క కు బిసి యువసేన "రక్షక్ దళం"లక్ష రూపాయల విరాళం



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

ఇటీవల కురిసిన భారీ వర్షాలు,వరదలు తో ములుగు నియోజక వర్గ ప్రాంతం అతలాకుతము అయిన విషయము అందరికీ తెలిసిందే. ఆయా ప్రాంతాల్లో కొన్ని వేల కుటుంబాల బ్రతుకులు చిద్ర మైపోయాయి. పశువులు, పక్షులు సైతం వరదల్లో కొట్టుకుపోయి బ్రతుకులు చీకటిమయం అయిపోయాయి. వరదల్లో పుస్తకాలు కొట్టుకుపోయి విద్యార్థుల బ్రతుకులు అగమ్య గోచరంగా తయారయ్యాయి. ఈ తరుణంలో స్థానిక ఎమ్మెల్యే సీతక్క వెను వెంటనే స్పందించి ఆయా ప్రాంతాలను పరిశీలించి బాధితులను ఆదుకోవడం కోసం ఎడతెరిపిలేని సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు. ఆవిడ చేస్తున్న సేవా కార్యక్రమాలకు చెలించి పోయిన బిసి యువసేన "రక్షక్ దళం" సభ్యులు హైదరాబాదులో సీతక్కను కలిసి వరద బాధితుల కు తగు విధం గా సహాయము నిమిత్తం లక్ష రూపాయలు అందించారు. ఈ ఆర్ధిక సాయాన్ని విద్యార్థులకు పుస్తకాలు కొని అందించడానికి మరియు తగు విధం గా అవసరార్థం తక్షణం ఉపయోగిస్తామని సీతక్క హామీ ఇచ్చారు. రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్, 26 బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో బిసి యువసేన జాతీయ సమన్వయకర్త పెచ్చటి మురళీ రామకృష్ణా రెడ్డి తో పాటు రక్షక్ దళం సభ్యులు గుత్తుల రమణమూర్తి, గుబ్బల వెంకటరమణ, వాసంశెట్టి నాగార్జున, మద్దూరి రాజు, సాగ బాలకృష్ణ తదితరులు సీతక్కను కలిసిన వారి లో ఉన్నారు.

## ఢిల్లీలోని ఏమ్స్ లో భారీ అగ్నిప్రమాదం



**న్యూ ఢిల్లీ - ప్రభాత సూర్యుడు :** దేశరాజధాని ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎఐఎమ్ఎస్)లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఎయిమ్స్ లోని రెండో అంస్తులో గల ఎండోస్కోపీ రూమ్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు అందులోని వారందరినీ బయటకు పంపించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. 6 ఫైర్ ఇంజన్లు మంటలను అదుపు చేస్తున్నాయి.

## అంగన్ వాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కి వినతి



**కోరుట్ల - - ప్రభాత సూర్యుడు :** తెలంగాణ రాష్టంలోని అంగన్ వాడీ టీచర్లు అండ్ మినీ - హెల్పేర్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి మెరుగైన వేతనాలు అందించేందుకు అసెంబ్లీ సమావేశంలో విషయం లేవనెత్తాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ములుగు ఎమ్మెల్యే సీతక్కలను సోమవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వేరువేరుగా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసో సియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి, డిప్యూటీ కార్యదర్శి సీహెచ్. సీతామహాలక్ష్మి ,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు కల్లూరి చందన ,ప్రధాన కార్యదర్శి మమత, శ్రీలత, మల్లికార్జున్ , తదితరులు పాల్గొన్నారు.

### సాగర తీరంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా

# ఏఐఎస్ఎఫ్ మాజీ విద్యార్థి నేతల ఆత్మీయ సమ్మేళనం

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏ.ఐ.ఎస్.ఎఫ్ మాజీ విద్యార్థి నేతల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నాగార్జనసాగర్ విజయ విహార్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్. టి. ఐ మాజీ కమిషన్ కట్టా శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఏ ఐ ఎస్ ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థి అమరుల స్థూపం వద్ద సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, తెలంగాణ గ్రామీణ బ్యాంకుల సంఘం కార్యదర్శి కారింగు బిక్షమయ్య, తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ చెరుకు సుధాకర్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహా రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి లలిత సత్యం, సిపిఐ సీనియర్ నాయకులు రత్నాకర్, ఆహ్వాన సంఘం నాయకులు కట్టా వెంకట్ రెడ్డి, గుర్రం వెంకట్ రెడ్డి, పొదిలి శ్రీనివాస్, కస్తాల




- ఆత్మీయ సమ్మేళనం సభలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు కట్ట శేఖర్ రెడ్డి

వెంకన్న, ఏ.ఐ.ఎస్.ఎఫ్ మజీ జాతీయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు శ్రావణ్ కుమార్ లతో కలిసి పుష్పలు వేసిన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాడు ని విద్యార్థి ఉద్యమాలను స్మరించుకున్నారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమాల ద్వారా చైతన్య పొంది నేడు నైతిక భావజాలతో వివిధ రంగాలు పనిచేస్తున్నమని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులంతా సహకారం అందించాలని సూచించారు. ఇలాంటి ఆత్మీయ కార్యక్రమాలు నిర్వహి ంచుకోవడం ద్వారా ఎక్కడెక్కడో స్థిరపడ్డ వారు ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. తెలంగాణ ప్రజానాట్య మండలి కార్యదర్శి పల్లె నరసింహ తన పాటలతో సభను అలరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు తిప్పర్తి మహేష్, పల్లె వెంకన్న, జిల్లా యాదయ్య, నల్పరాజు సతీష్, రమావత సీతారాం నాయక్, ఓయూ విద్యార్థి మాజీ నాయకులు స్టాలిన్ జినుకుంట్ల లింగయ్య, జక్కుల వీరయ్య చింతపల్లి వెంకటయ్య జిల్లా యాదయ్య గోరేటి రాములు చిత్రం సైదులు, బొబ్బిలి శ్రీధర్, బరిగల వెంకన్న, ఆంజనేయులు, మురళి తదితరులు పాల్గొన్నారు.




- ఆత్మీయ సమ్మేళనం సభలో అభివాదాలు తెలియజేస్తున్న ఏఐఎస్ఎఫ్ మాజీ విద్యార్థి నాయకులు

# మాదన్నపేట్ మార్కెట్ లో అక్రమ పార్కింగ్ వసూళు

- రైతులను, వ్యాపారస్తులను బెదిరిస్తున్న ఓ ముఠా జీహెచ్ఎంసి , పోలీసులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం తో పలు అనుమానాలు
- 100కు పిర్యాదు చేసి అక్రమపార్కింగ్ దారులను పట్టించారు..
- కానీ కొద్ది సేపటికే వదిలేయడంతో మళ్ళీ వసూళ్లు
- దొంగ సొసైటీ సృష్టించి పోలీసులను, కోర్టులను, జీహెచ్ఎంసి వ్యవస్థలను మోసం చేస్తున్న అక్రమపార్కింగ్ దారులు మాదన్నపేట్ పోలీసు స్టేషన్లో ఘట

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :**


మాదన్నపేట్ మార్కెట్ లో ఓ ముఠా దొంగ సొసైటీలు సృష్టించి అక్రమ పార్కింగ్ కు పాల్పడుతున్నారు. ఈ వ్యవహారం పై గతంలో పోలీసులు కేసులు కూడా నమోదు చేశారు. కానీ అక్రమ దారులు నిరంతరం కొత్త వ్యహాలతో కోర్టును, పోలీసులను, జీహెచ్ ఎంసిఇ వ్యవస్థలకు చుక్కలు చూపిస్తున్నారు. ఓ తరుణ ంలో జీహెచ్ఎంసి అధికారులు కోర్టు ద్వారా అక్రమ పార్కింగ్ పేపర్లు సరి కావని నిరూపించి మూసివేశారు. మళ్ళీ ఈ అక్రమ పార్కింగ్ దళారులు వసూళ్లు పాల్పడటంతో పోలీసులకు పట్టించారు. కానీ 10 నిముషాల్లో పోలీసులు వదిలేయడంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు మార్కెట్ ఎవరి పేరు మీద ఉన్నది...ఏ దొంగ సొసైటీ అక్రమాలకు పాల్పడుతుంది? అసలు నగరంలో పార్కింగ్ వ్యవస్థ ఉన్నదా...ఉంటే ఏ డాక్యుమెంట్లతో అనుమతులు పొందాలి. నియమనిబంధనలు ఉండాలి చూడాల్సిన బాధ్యత పోలీసులకు , జీహెచ్ఎంసికి ఉన్నది..కానీ ఎన్ని వ్యవస్థలు ఉన్న ఫలితం ఏమిటి... అక్రమాదారులకు పంట పండుతుంది...ఇకనైనా పోలీసులు, జీహెచ్ఎంసి స్పందించి చట్టపరంగా వ్యవస్థలకు న్యాయం చేసి అక్రమాదారులను అరికట్టాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- చేనేతమిత్ర పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు రూ. 3వేలు

## చేనేతకు ప్రభుత్వం చెయూత

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:**

రాష్ట్రంలోని నేతన్నల కోసం చేనేత మిత్ర అనే పథకాన్ని ఈ నెల నుంచే అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. చేనేతమిత్ర పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు రూ. 3 వేలు ఇస్తామన్నారు. మన్నెగూడలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.చేనేత మీద 5 శాతం జీఎస్టీ వేసిన మొట్టమొదటి ప్రధాని మోదీ అని కేటీఆర్ మండిపడ్డారు. చేనేత వద్దు.. అన్ని రద్దు అనేలా కేంద్రం తీరు ఉందని ధ్వజమెత్తారు. కేంద్రం చేనేతకారులపై మరిన్ని భారాలు వేస్తుందన్నారు. చిన్నప్పుడు చేనేతకారుల ఇంట్లో ఉండి సీఎం కేసీఆర్ చదువుకున్నారు. చేనేత కార్మికుల గురించి సీఎం కేసీఆర్‌కు తెలిసినంత ఎవరికి తెలియదు. సీఎం కేసీఆర్ చేనేతకు చేయూత పథకం తీసుకొచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు.చేనేతలకు రూ. 200 కోట్ల రుణాలు. చేనేతలకు డీసీసీబీ, టెస్కాబ్ ద్వారా రూ. 200 కోట్ల రుణాలు అందిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. చేనేతలు తమ నివాసాల వద్ద షెడ్ నిర్మించు కునేందుకు సాయం చేస్తామని ప్రకటి ంచారు. నేతన్నకు చేయూత ద్వారా 59 నుంచి 75 ఏండ్ల వరకు బీమా అమలు చేస్తున్నాం. ఈ పథకం ద్వారా రూ. 5 లక్షల బీమా కల్పిస్తామన్నారు. చేనేత హెల్త్ కార్డుల ద్వారా ఓపీ సేవలకు రూ. 25 వేలు ఇస్తామని ప్రకటించారు. నేటి నుంచి తెలంగాణ చేనేత మగ్గం పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రూ. 40.50 కోట్లతో 10,652 ఫ్రేమ్ మగ్గాలు అందుబాటులోకి తెస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. నేతన్నల కోసం చేనేత హెల్త్ కార్డు. మృతి చెందిన కార్మికుల కుటుంబానికి టెస్కో సాయం రూ. 25 వేలకు పెంచుతామని కేటీఆర్ తెలిపారు. నేతన్నల




కోసం చేనేత హెల్త్ కార్డు ప్రారంభిస్తున్నామని తెలిపారు. చేనేత కార్మికులను కాపాడుకుంటానని 2001లోనే సీఎం కేసీఆర్ చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారు. వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేశాం. శ్రామికులుగా సూరత్ వెళ్లి పారిశ్రామికులుగా స్వరాష్ట్రం తిరిగి వచ్చారు. ఉప్పల్‌లో అద్భుతమైన హ్యాండ్‌లూం మ్యూజియం నిర్మిస్తాం. పోచంపల్లి హ్యాండ్‌లూం పార్కును రూ. 12.60 కోట్లతో పునరుద్ధరణ చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు.

# బాధితులకు సత్వర న్యాయం గ్రీవెన్స్ డే లక్ష్యం

### జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

**జగిత్యాల - ప్రభాత సూర్యుడు:** బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని రీజనల్ పోలీస్ జిల్లా ఎస్పీ భాస్కర్ ఆదేశించారు. అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 29 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భూ సమస్యల విషయంలో అన్ని కోణాలలో సమగ్రంగా విచారణ చేసి, క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను తెలుసుకొని అందుకు అనుగుణంగా బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.



Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215